SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 208 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 27-11-2026

యలహంక ప్యాలస్ గురించి నాకు, కేవీపీకి తెలుసు..

కోర్టు సమన్లు పంపితే వాస్తవాలు చెబుతా



- కోర్టు అడిగితే 'యలహంక' వివరాలు చెబుతా!
- యలహంక ప్యాలెస్ వివాదంపై విజయసాయి రెడ్డి కీలక వ్యాఖ్యలు
- అది జగన్, షర్మిల వ్యక్తిగత అంశమని వ్యాఖ్య
- వైఎస్సార్ ఉద్దేశం ఏమిటో తనకు, కేవీపీకి తెలుసన్న విజయసాయి

బెంగళూరులోని యలహంక ప్యాలెస్ వివాదంపై పరివర్తన రాజనీతి పార్టీ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయి రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వివాదం వైసీపీ అధినేత మిగతా 2లో

- ఇదో చారిత్రాత్మక ఘట్టం.. శ్రీవారికి భారీ విరాళంపై సీఎం చంద్రబాబు
- ఉండవల్లిలో కుటుంబ సమేతంగా ఓటేసిన సీఎం చంద్రబాబు
- శ్రీవారికి 121 కిలోల ఆభరణాలు సమర్పించిన జైన్ దంపతులు
- తిరుమల వేదికగా జైన్ దంపతుల అపూర్వ దాతృత్వాన్ని కొనియాడిన సీఎం
- శ్రీకృష్ణదేవరాయల నాటి భక్తి సంప్రదాయాన్ని నేటి తరానికి గుర్తుచేసిన వైనం
- టీటీడీ ఆధ్వర్యంలో 5 వేల నూతన ఆలయాల నిర్మాణానికి ప్రణాళికలు
- దేశ రాజధానులు, విదేశాల్లోనూ శ్రీవారి ఆలయాల ఏర్పాటుకు సన్నాహాలు
- తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారు ఆభరణాల విరాళం
- చెన్నైకి చెందిన పారిశ్రామికవేత్త వర్ధమాన్ జైన్ భారీ కానుక
- విరాళం విలువ సుమారు రూ. 206 కోట్లుగా అంచనా

శ్రీకృష్ణదేవరాయల నాటి భక్తి పరంపర


మళ్లీ చూస్తున్నాం

జైన్ దంపతుల దాతృత్వాన్ని ప్రశంసించిన సీఎం చంద్రబాబు



తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారికి చెన్నైకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వర్ధమాన్ జైన్, రాధికా జైన్ దంపతులు సమర్పించిన రూ.206 కోట్ల విలువైన 121 కిలోల బంగారు, వజ్రాభరణాల విరాళం భక్తి పరంపరలో ఓ సువర్ణాధ్యాయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కొనియాడారు. సతీసమేతంగా ఈ సమర్పణ కార్యక్రమంలో పాల్గొన్న మిగతా 2లో

ఏపీలో ప్రశాంతంగా గ్రామ పంచాయతీ పోలింగ్



- రాష్ట్రంలో గ్రామ పంచాయతీ తొలి విడత ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది.
- విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులోని విజ్ఞాన విహార స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా సందర్శించారు.

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ తొలి విడత ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులోని విజ్ఞాన విహార స్కూల్‌లో ఏర్పాటు చేసిన మిగతా 2లో

రాజ్యాంగాన్ని మించినది లేదు

- రాజ్యాంగమే సర్వోన్నత గ్రంథమంటూ మోదీ ఆర్కైవ్ ప్రత్యేక వీడియో
- 2014 గోవా ర్యాలీలో 'ఇండియా ఫస్ట్' సూత్రాన్ని గుర్తుచేసిన ప్రధాని మోదీ
- మువ్వన్నెల జెండా గౌరవం ఎప్పటికీ తగ్గదన్న నాటి ప్రసంగం ప్రస్తావన



రాజ్యాంగానికి మించిన పవిత్ర గ్రంథం లేదని, 'దేశమే ప్రథమం' (ఇండియా ఫస్ట్) అనే భావనతోనే ప్రధాని నరేంద్ర మోదీ తన రాజకీయ జీవితాన్ని మిగతా 2లో

అహంకారం వద్దు.. కలిసి పనిచేయాలి

- ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) మధ్య సీట్ల పంపకాలు ఆసక్తికర మలుపులు తిరుగుతున్నాయి.
- రెండు పార్టీల మధ్య విభేదాలు కొనసాగుతున్న వేళ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.



ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) మధ్య సీట్ల పంపకాలు ఆసక్తికర మలుపులు తిరుగుతున్నాయి. రెండు పార్టీల మధ్య విభేదాలుమిగతా 2లో

శ్రీకాళహస్తి మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ దౌర్జన్యాలకు దిగుతోంది



- ఓటమి భయంతోనే టీడీపీ అరాచకాలు: ఎంపీ గురుమూర్తి
- ఓటమి భయంతోనే వైసీపీ ఏజెంట్లను అక్రమంగా అరెస్ట్ చేయించారని ఆరోపణ
- 26వ వార్డులో వైసీపీ ఏజెంట్ నవీన్‌పై దాడి జరిగిందని వెల్లడి
- శ్రీకాళహస్తి మున్సిపల్ ఎన్నికల్లో ఉదయం 6 గంటలు నుంచే టీడీపీ అరాచకాలు మొదలయ్యాయని వైఎస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి మండిపడ్డారు.


శ్రీకాళహస్తి మున్సిపల్ ఎన్నికల్లో ఉదయం 6 గంటలు నుంచే టీడీపీ అరాచకాలు మొదలయ్యాయని వైఎస్సార్ సీపీ ఎంపీ గురుమూర్తి మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను అక్రమంగా అరెస్ట్ చేశారని.. టీడీపీని ఓటమి భయం వెంటాడుతోందని గురుమూర్తి అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుల్ని, కార్యకర్తల్ని ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోం అని ఆయన హెచ్చరించారు. మిగతా 2లో

- అచ్చంపేటకు సాగునీరు అందించే బాధ్యత నాది : సీఎం
- హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంవిధాన్ రక్షా మార్చ్
- ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు భారీ ర్యాలీ
- రాజ్యాంగంపై కుట్ర జరుగుతోందన్న సీఎం రేవంత్‌రెడ్డి
- రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కలిసిరావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.
- రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో 'సంవిధాన్ రక్షా మార్చ్' పేరిట భారీ ర్యాలీ నిర్వహించారు.
- ట్యాంక్‌బండ్‌పై ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ప్రదర్శన, నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వరకు సాగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఈ మార్చ్‌కు నాయకత్వం వహించారు.
- కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశంలో రాజ్యాంగంపై కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు.

మేము పాలకులం కాదు..

ప్రజా సేవకులం

ప్రమాదంలో భారత రాజ్యాంగం



రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కలిసిరావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో 'సంవిధాన్ రక్షా మార్చ్' పేరిట భారీ ర్యాలీ నిర్వహించారు. ట్యాంక్‌బండ్‌పై ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ప్రదర్శన, నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వరకు సాగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మిగతా 2లో

డీలిమిటేషన్‌కు సంబంధించిన డ్రాఫ్ట్ బిల్లు త్వరలోనే రాబోతోంది



- తెలంగాణలో డీలిమిటేషన్ ప్రక్రియ ఖాయం
- సీఎం రేవంత్ స్లోగన్ బాగుంది
- 'కోటి ఓట్లు - 90 సీట్లు' అన్న కాంగ్రెస్ నినాదం బాగుందని ఎద్దేవా
- కాంగ్రెస్ నాయకులకు త్వరలోనే అసలు వాస్తవాలు తెలుస్తాయని వ్యాఖ్య

తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియ జరిగి తీరుతుందని, ఇందుకు సంబంధించిన డ్రాఫ్ట్ బిల్లు త్వరలోనే రాబోతోందని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పష్టం చేశారు. రాష్ట్ర రాజకీయాలు, సాగునీటి ప్రాజెక్టులు, రాబోయే ఎన్నికల అంశాలపై ఆయన మాట్లాడుతూ మిగతా 2లో

ఏపీలో పంటల బీమా దరఖాస్తులు 2.3 రెట్లు పెరిగాయి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆరో స్థానంలో నిలిచింది

- పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీపై వాస్తవాలను విస్మరించి రైతులను తప్పుదోవ పట్టించేలా వైసీపీ అధిష్టానం తప్పుడు ప్రచారం చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు.
- ఖరీఫ్-2025తో పోలిస్తే ఖరీఫ్-2026లో పంటల బీమా నమోదు రెట్టింపు పైగా పెరిగిందని.. ఇది కూటమి ప్రభుత్వ చర్యలకు నిదర్శనమని పేర్కొన్నారు.
- ఈ ఖరీఫ్-2026లో సాగైన 31.01 లక్షల హెక్టార్లలో 17.07 లక్షల హెక్టార్లు (55.05 శాతం) బీమా పరిధిలోకి వచ్చాయని వివరించారు.



పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీపై వాస్తవాలను విస్మరించి రైతులను తప్పుదోవ పట్టించేలా వైసీపీ అధిష్టానం తప్పుడు ప్రచారం చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మిగతా 2లో

మహిళల హక్కులు, స్వేచ్ఛకు రాజ్యాంగమే రక్షణ



మహిళల హక్కులు, స్వేచ్ఛకు రాజ్యాంగమే రక్షణ అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు.

మహిళల సాధికారత కోసమే తాను పార్టీ పెట్టానని పేర్కొన్నారు. పంచాయతీ టు పార్లమెంట్ వరకు మహిళలు జెండా ఎగరవేసే వరకు ఆర్థికంగా, అండగా ఉంటానని భరోసా కల్పించారు.

మహిళల హక్కులు, స్వేచ్ఛకు రాజ్యాంగమే రక్షణ అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. మిగతా 2లో

"మా ప్రభుత్వ హయాంలో చేపట్టిన రాయలసీమ లిఫ్ట్ స్కీం కొత్త ప్రాజెక్టు కాదు!

పనుల నిలిపివేతపై ఆగ్రహం..

- తెలంగాణలో మాటల యుద్ధంపై వైఎస్ జగన్ సంచలన ట్వీట్
- రాయలసీమ లిఫ్ట్ స్కీంపై తెలంగాణలో జరుగుతున్న మాటల యుద్ధం వాస్తవాలను మరుగున పరుస్తోందని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ట్వీట్ చేశారు.
- ఈ అంశంపై స్పష్టత ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తన హోట్‌లైన్ కాంగ్రెస్‌తో దోస్తీ రాజకీయాల కోసం మౌనంగా ఉన్నారని ఆయన విమర్శించారు.



రాయలసీమ లిఫ్ట్ స్కీంపై తెలంగాణలో జరుగుతున్న మాటల యుద్ధం వాస్తవాలను మరుగున పరుస్తోందని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ట్వీట్ చేశారు. ఈ అంశంపై స్పష్టత ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మిగతా 2లో

రాజ్యాంగాన్ని మించినది లేదు

కొనసాగిస్తున్నారని ప్రముఖ సోషల్ మీడియా వేదిక 'మోదీ ఆర్కైవ్' పేర్కొంది. రాజ్యాంగ దినోత్సవం (నవంబర్ 26) సందర్భంగా మోదీ గత ప్రసంగాలతో కూడిన ఓ ప్రత్యేక వీడియోను పంచుకుంటూ ఈ విషయాన్ని గుర్తుచేసింది.రాజ్యాంగ స్ఫూర్తిని చాటిన వీడియో:ప్రభుత్వాలు మారినా రాజ్యాంగ ఔన్నత్యం, మువ్వన్నెల జెండా గౌరవం, స్వాతంత్ర్య సమరయోధుల వారసత్వం శాశ్వతంగా నిలిచిపోవాలని ప్రధాని మోదీ గతంలో చేసిన వ్యాఖ్యలను 'మోదీ ఆర్కైవ్' ఈ పోస్ట్‌లో ఉటంకించింది. 38 సెకన్ల నిడివి గల ఈ వీడియోలో ఆయన ప్రసంగాల్లోని కీలక ఘట్టాలు ఉన్నాయి:విజయ్ సంకల్ప్ ర్యాలీ (గోవా, 2014): లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో మోదీ మాట్లాడుతూ.. తమకు రాజ్యాంగమే పరమ పవిత్ర గ్రంథమని, 'దేశమే ప్రథమం' అనే ధర్మానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు (రాజ్‌కోట్, 2010): గుజరాత్ ముఖ్యమంత్రి హోదాలో పాల్గొన్న మోదీ, జాతీయ జెండాకు ఇచ్చే గౌరవం ఎన్నటికీ తగ్గదని ఉద్ఘాటించారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌తో పాటు రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యుల సేవలను స్మరించుకునేందుకు నవంబర్ 26ను అధికారికంగా 'రాజ్యాంగ దినోత్సవం'గా గుర్తించాలనే నిర్ణయం 2015లో ప్రధాని మోదీ నేతృత్వంలోనే వెలువడింది. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా ఆ ఏడాది దీనికి అధికారిక నోటిఫికేషన్ విడుదల చేశారు.అంతకుముందు 2010లో భారత రాజ్యాంగం ఏర్పాటైన 60 ఏళ్ల మైలురాయి సందర్భంగా, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోదీ సురేంద్రనగర్‌లో 'సంవిధాన్ గౌరవ్ యాత్ర' నిర్వహించారు. అలంకరించిన ఏనుగు అంబారీపై రాజ్యాంగ ప్రతిని ఉంచి, నగర వీధుల్లో ఘనంగా ఊరేగించి రాజ్యాంగ విలువలను చాటిచెప్పారు.

అహంకారం వద్దు.. కలిసి పనిచేయాలి

కొనసాగుతున్న వేళ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్‌ను ఉద్దేశించి పరోక్షంగా చురకలు అంటించారు. నాయకులు అహంకారాన్ని వీడి ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారునవంబర్ 26న లక్నోలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ సభలో ఖర్గే ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ నేతలను ఒక్కొక్కరినీ ప్రస్తావిస్తూ ఇమ్రాన్ మసూద్ గురించి మాట్లాడారు. ఇమ్రాన్ మసూద్ టీవీల్లో తరచూ కనిపిస్తారని, ఎంతో ఉత్సాహంగా తన అభిప్రాయాలను వెల్లడిస్తుంటారని ఖర్గే అన్నారు. అయితే మాటల కంటే పనికే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నాయకులంతా కలిసి పనిచేస్తేనే పార్టీ మరింత ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. పార్లమెంటులో ఇమ్రాన్ మసూద్ పార్టీ తరఫున గట్టిగా తన వాణిని వినిపిస్తున్నారని, కాంగ్రెస్ వైఖరిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు.ఇదే ప్రసంగంలో ఖర్గే కీలక సూచనలు చేశారు (జశీఅస్త్రతీవంం స్రూ శామ్ఖ శాస్త్రుంతీఅఅస్త్ర). ఉత్తరప్రదేశ్‌లో బీజేపీని, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఎదుర్కోవాలంటే ప్రతిపక్షాలు ఐక్యంగా ఉండాలని అన్నారు. విజయం సాధించాలంటే అంతర్గత విభేదాలకు తావివ్వకూడదని సూచించారు. నాయకులు అహంకారాన్ని పక్కనపెట్టి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.కాగా, సమాజ్‌వాదీ పార్టీతో సీట్ల పంపకాల చర్చలపై ఇమ్రాన్ మసూద్ కొద్ది రోజులుగా బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎస్పీ వైఖరిపై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'మేము మీ పొత్తు భాగస్వాములమా? లేక మీ సేవకులమా?' అంటూ ఎస్పీ నాయకత్వాన్ని నిలదీశారు. ఈ నేపథ్యంలో తాజాగా ఖర్గే చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

శ్రీకాళహస్తి మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ దౌర్జన్యాలకు దిగుతోంది

26 వార్డు పోలింగ్ కేంద్రం వద్ద బయట నుంచి వచ్చిన వ్యక్తులు 200 మంది గూండాలు తీసుకువచ్చి దౌర్జన్యాలు చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్ నవీన్‌పై దాడి చేశారు. జనరల్ ఏజెంట్స్ పాస్ ఇవ్వడానికి ఇబ్బందులు పెట్టారు త్వరలో తిరుపతిలో పీఎం పర్యటన నేపథ్యంలో అన్ని విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్తామని గురుమూర్తి అన్నారు.ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారు. పోలింగ్ సమయంలో బైండోవర్ కేసులు పెట్టి వైఎస్సార్‌సీపీ నేతలను వేధిస్తున్నారు. పోలింగ్ అధికారులు, టీడీపీ నాయకులు దౌర్జన్యంపై న్యాయపోరాటం కొనసాగిస్తాం.వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు యాదవ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం దినోత్సవం రోజు సాక్షాత్తు రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కును కాలరాసే విధంగా టీడీపీ వ్యవహరిస్తోంది. శ్రీకాళహస్తిలో దొంగ ఓట్లును ప్రోత్సహిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.శ్రీకాళహస్తి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని తిరుపతి వైసీపీ ఎంపీ గురుమూర్తి తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఉదయం 6 గంటల నుంచే టీడీపీ నాయకులు దౌర్జన్యాలు ప్రారంభించారని ఆయన మండిపడ్డారు. ఓటమి భయం వెంటాడుతుండటంతోనే వైసీపీ ఏజెంట్లను అక్రమంగా అరెస్ట్ చేయిస్తున్నారని ఆయన విమర్శించారు. వైసీపీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.శ్రీకాళహస్తి పట్టణంలోని 26వ వార్డు పోలింగ్ కేంద్రం వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారిందని ఎంపీ తెలిపారు. బయటి ప్రాంతాల నుంచి దాదాపు 200 మందిని తీసుకువచ్చి స్థానికంగా భయాందోళనలు సృష్టిస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలోనే 26వ వార్డులో తమ పార్టీ ఏజెంట్ నవీన్‌పై దాడికి తెగబడ్డారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, నిబంధనల ప్రకారం జనరల్ ఏజెంట్లకు పాస్‌లు జారీ చేయడంలో కూడా తీవ్రమైన ఇబ్బందులు సృష్టించారని ఆయన ఆక్షేపించారు.ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా జరగనీయకుండా అధికార పార్టీ నాయకులు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఎంపీ ఆరోపించారు. స్థానికంగా జరుగుతున్న ఈ పరిణామాలు, అక్రమాలన్నింటినీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

డీలిమిటేషన్‌కు సంబంధించిన డ్రాఫ్ట్ బిల్లు త్వరలోనే రాబోతోంది

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు.వచ్చే ఎన్నికల్లో మళ్లీ తామే అధికారంలోకి వస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమాపై అర్వింద్ వ్యంగ్యంగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ చెబుతున్న 'కోటి ఓట్లు - 90 సీట్లు' అనే నినాదం వినడానికి బాగుందని, అయితే అదంతా కేవలం భ్రమ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నాయకులకు అసలు వాస్తవం ఏమిటో స్పష్టంగా తెలిసి వస్తుందని వ్యాఖ్యానించారు.ఇదే సమయంలో బీఆర్ఎస్ పార్టీపైనా విమర్శలు గుప్పించారు. కృష్ణా, గోదావరి నదీ జలాలను ఏపీ తరలించుకు పోవడానికి బీఆర్ఎస్ పార్టీనే కారణమని ఆరోపించారు.తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియ జరిగి తీరుతుందని, ఇందుకు సంబంధించిన డ్రాఫ్ట్ బిల్లు త్వరలోనే రాబోతోందని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పష్టం చేశారు. రాష్ట్ర రాజకీయాలు, సాగునీటి ప్రాజెక్టులు, రాబోయే ఎన్నికలపై ఆయన కీలక వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

యలహంక ప్యాలస్ గురించి నాకు, కేవీపీకి తెలుసు..

కోర్టు సమన్లు పంపితే వాస్తవాలు చెబుతా

జగన్, ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలల వ్యక్తిగత అంశమని ఆయన స్పష్టం చేశారు. గతంలో వైఎస్ కుటుంబానికి ఆడిటర్‌గా పనిచేసిన నేపథ్యం ఉన్నందున తనకు ఆ ఆస్తికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసని విజయసాయి రెడ్డి తెలిపారు. అయితే, ఈ అంశంపై తాను మాట్లాడనని చెప్పారు.' 'బెంగళూరులోని యలహంక ప్యాలెస్ వివాదం జగన్, షర్మిలకు మాత్రమే సంబంధించిన అంశం. గతంలో వారివద్ద ఆడిటర్‌గా పనిచేసిన నాకు ఆ ప్యాలెస్ వివరాలన్నీ తెలుసు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఉద్దేశమేంటన్నది ఆయన కుటుంబసభ్యులకు, నాకు, కేవీపీకి మాత్రమే తెలుసు. ఇది వాస్తవం. ఈ అంశంపై ఒకవేళ కోర్టు నాకు సమన్లు పంపితే.. తప్పకుండా వాస్తవాలు చెప్పాల్సిందే" అని స్పష్టం చేశారు. జగన్, షర్మిల మధ్య జరుగుతున్న యలహంక ఆస్తుల వివాదం వారి వ్యక్తిగతమని పరివర్తన రాజనీతి పార్టీ(పీఆర్‌పీ) అధ్యక్షుడు వి.విజయసాయిరెడ్డి అన్నారు. పూర్తి వివరాలు తనకు తెలిసినప్పటికీ బయట మాట్లాడడం కరెక్టు కాదని చెప్పారు. అయితే ఈ ఆస్తుల వివాదంలో కోర్టు గనుక తనకు సమన్లు పంపితే, తనకు తెలిసిన విషయాలను న్యాయస్థానం ముందు తప్పక చెబుతానని స్పష్టం చేశారు. గతంలో వారి కుటుంబానికి ఆడిటర్‌గా పనిచేశానని, వైఎస్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఆస్తుల విషయాలు తనకు, కేవీపీ రామచంద్రరావుకు మాత్రమే తెలుసన్నారు. తనకైతే చెప్పే ఉద్దేశం లేదన్నారు. ప్రతి కుటుంబంలో సమస్యలు ఉంటాయని, వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలని హితవు పలికారు. బుధవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డే అసలైన వెన్నుపోటుదారుడని ఆరోపించారు. వైసీపీ నుంచి బయటకు వచ్చిన తనను వెన్నుపోటుదారుగా పేర్కొంటూ జగన్ పార్టీ అండ్ కో ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కావాలనే తొందరలో.. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి రెండుసార్లు సీఎం పదవి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకే జగన్ వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. ముఖ్యమంత్రి పదవిని నిరాకరించడంతోనే జగన్ కాంగ్రెస్‌ను వీడారని చెప్పారు. వైఎస్సార్‌సీపీలో తనను బలవంతంగా ప్రాంతీయ కోఆర్డినేటర్‌గా పరిమితం చేసి.. తన కింద పనిచేసిన సజ్జల రామకృష్ణారెడ్డిని రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించి, ఆయనకు రిపోర్ట్ చేయాలని చెప్పడం తనను అవమానించడమేనని అన్నారు. ఆత్మగౌరవం కోసమే బయటకు వచ్చానన్నారు.

ఏపీలో ప్రశాంతంగా గ్రామ పంచాయతీ పోలింగ్

పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బంది విధులను కమిషనర్ పరిశీలించారు.ఓటర్లకు కల్పించిన మౌలిక సదుపాయాలు, పోలింగ్ ప్రక్రియ నిర్వహణ తీరును ఎస్ఈసీ సమీక్షించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చేపట్టిన చర్యలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల నియమావళి అమలు తీరును అనిల్ చంద్ర తనిఖీ చేశారు.గ్రామ పంచాయతీల్లో పోలింగ్ భారీగా జరుగుతోందని ఎస్ఈసీ తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా గతంలో కన్నా పోలింగ్ బాగా జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోందని తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదన్నారు. రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో చెదురుమదురు సంఘటనలు జరిగాయని అన్నారు. ఎన్నికలకు సంబంధించి భద్రతా ఏర్పాట్లపై ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఈ పర్యటనలో ఎస్ఈసీతో పాటు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశా కూడా ఉన్నారు.

మేము పాలకులం కాదు.. ప్రజా సేవకులం

స్వయంగా ఈ మార్చ్‌కు నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశంలో రాజ్యాంగంపై కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. మోదీ ముఖా నుంచి రాజ్యాంగాన్ని రక్షించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పని చేస్తోందని స్పష్టం చేశారు. తాము పాలకులం కాదని, ప్రజాసేవకులమని అన్నారు. నియంతల వంటి పాలకులు ఉండాలో లేక ప్రజల కోసం పోరాడేవారు ఉండాలో ప్రజలే నిర్ణయించుకోవాలని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుకోవడానికి రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా కలిసిరావాలని కోరారు.నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు గురువారం పదరా మండలం నల్లమలలోని మద్దిమడుగు గ్రామం వద్ద సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా రూ.450 కోట్ల నిధులు కేటాయిస్తూ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. జై సేవాలాల్ అంటూ.. దేశ నలుమూలలా జై సేవాలాల్ నినాదం వినిపించాలని ప్రసంగాన్ని ప్రారంభించారు. లంబాడి సోదరులకు అభినందనలు తెలుపుతూ 350 సంవత్సరాల క్రితం అనంతపురంలో జన్మించిన సంతు సేవాలాల్ ఒక ఉన్నత ఆశయంతో గిరిజన ప్రజలు సన్మార్గంలో ప్రయాణిస్తూ మాంసం, మద్యానికి దూరంగా ఉంటూ సేవాగుణం కలిగి ఉండాలని భావించి పర్యటించిన గొప్ప మహానుభావుడన్నారు.

గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుగా..

గత ప్రభుత్వాలు లంబాడ గిరిజనులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నాయని, ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ పాలనలో లంబాడ గిరిజనుల దీనస్థితిని గమనించి 1976లో ఎస్టీ జాబితాలో చేర్చిన ఘనత ఇందిరమ్మకే దక్కుతుందని, అలాగే వలస వెళ్లిన గిరిజనులకు అసైన్డ్ భూములు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని, అలాగే ఇప్పటివరకు దున్నేవాడికే భూమి అనే నినాదంతో గతంలో 12 లక్షల ఎకరాలు పంచిన ఘనత ఇందిరమ్మ పాలనదన్నారు. అందుకు గుర్తుగా లంబాడ గిరిజన పిల్లలకు ఆనాడు ఇందిరమ్మ, నేడు ప్రియాంక గాంధీ పేర్లను పెట్టుకుంటున్న విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు 3.5 లక్షల ఇందిరమ్మ పక్కా గృహాలు ఇచ్చిందన్నారు. అలాగే రూ.342 కోట్లతో ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీలో అత్యధికంగా గిరిజనులకు లబ్ధి చేకూరుతుందన్నారు.అలాగే ఉచిత బస్సు పాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మీ బతుకులు బాగుండాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుందన్నారు. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని, నిజాం నవాబు ప్రభుత్వాన్ని గడగడలాడించిన చరిత్ర లంబాడీలదని, తెలంగాణ సాయుధ పోరాటంలో భీమ్ రెడ్డి నరసింహారెడ్డి రజాకారులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న క్రమంలో ఆయనకు ఆశ్రయం కల్పించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ఎస్సీ కమిషన్ మాదిరిగానే ఎస్టీ కమిషన్ త్వరలోనే ఏర్పాటు చేసుకుందామని, చైర్మన్‌ను లంబాడి జాతి నుంచి ఎంపిక చేసే బాధ్యతను జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావులకు సూచించారు.

అచ్చంపేటకు సాగునీరు అందించే బాధ్యత నాది..

వెనుకబడిన అచ్చంపేట ప్రాంతానికి సాగునీరు అందించే బాధ్యత నాదేనని సీఎం రేవంత్ రెడ్డి సభా వేదికగా ప్రకటించారు. 0.1 టీఎంసీ, 0.6 పీఎంసీలో రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదన్నారు.

అచ్చంపేటకు ఇద్దరు ఎమ్మెల్యేలు..

ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో భాగంగా అచ్చంపేటలో డాక్టర్ వంశీకృష్ణను 50 వేల మెజారిటీతో గెలిపిస్తే తగిన విధంగా అభివృద్ధి జరుగుతుందని చెప్పినట్టుగానే ఎమ్మెల్యేగా గెలిపించారని, కానీ నాతో కలుపుకొని అచ్చంపేటకు ఇద్దరు ఎమ్మెల్యేలు అన్న విషయం గుర్తుపెట్టుకోవాలని సీఎం సభలో ప్రకటించారు.

శ్రీకృష్ణదేవరాయల నాటి భక్తి పరంపర మళ్లీ చూస్తున్నాం

అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంపాదించిన సంపదను సమాజ సేవకు, భగవత్ కైంకర్యానికి వినియోగించడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని, జైన్ దంపతుల దాతృత్వం అందరికీ ఆదర్శప్రాయమని ప్రశంసించారు.విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల నాటి నుంచి నేటి జైన్ దంపతుల దాకా స్వామివారిపై భక్తివిశ్వాసాలు అవిచ్ఛిన్నంగా కొనసాగుతున్నాయని సీఎం గుర్తుచేశారు. నిత్యం మూలవిరాట్టుకు అలంకరించే 120 కిలోల ఆభరణాలకు అదనంగా, దైవ సంకల్పంతోనే 121 కిలోల ఆభరణాలు సమర్పించినట్లు దాతలు చెప్పడం వారి నిస్వార్థ భక్తికి నిదర్శనమన్నారు. ఇతర ధనవంతులు కూడా ముందుకొచ్చి పేదల సంక్షేమానికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు .రాష్ట్రంలో టీటీడీ సహకారంతో 5 వేల ఆలయాలు నిర్మించడంతో పాటు, దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో, విదేశాల్లో హిందువులు అధికంగా ఉండే ప్రాంతాల్లో శ్రీవారి దేవాలయాలను, అన్నప్రసాద కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. తిరుమలకు నీటి కొరత లేకుండా హంద్రీ-నీవా ద్వారా కల్యాణి డ్యామ్‌కు, సోమశిల ద్వారా బాలాజీ రిజర్వాయర్‌కు నీటిని తరలిస్తామని, అవసరమైతే రెండో పైప్‌లైన్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలిపిరి దాడి సమయంలో శ్రీవారే తనకు ప్రాణభిక్ష పెట్టి పునర్జన్మ ప్రసాదించారని ఈ సందర్భంగా సీఎం భావోద్వేగంతో గుర్తు చేసుకున్నారు.తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి ఓ భక్తుడు భారీ స్థాయిలో బంగారు ఆభరణాలను విరాళంగా సమర్పించారు. చెన్నైకి చెందిన పారిశ్రామికవేత్త వర్ధమాన్ జైన్, సుమారు రూ. 206 కోట్ల విలువైన 121 కిలోల స్వర్ణాభరణాలను శ్రీవారికి కానుకగా అందించారు. నేడు తిరుమలలో జరిగిన ఈ చారిత్రాత్మక అప్పగింత కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు హాజరయ్యారు.ఈ విరాళం వివరాలను పరిశీలిస్తే, 106 కిలోల బంగారంతో స్వామివారి అలంకరణ కోసం వజ్రాలు, రత్నాలు పొదిగిన పాదకవచాలు, కౌస్తుభం, నాగాభరణాలు వంటివి ఉన్నాయి. మిగిలిన 15 కిలోల బంగారంతో పద్మావతి అమ్మవారికి బంగారు వస్త్రాన్ని రూపొందించారు. సీఎం చంద్రబాబు సమక్షంలోనే టీటీడీ అధికారులకు వర్ధమాన్ జైన్ ఈ ఆభరణాలను అధికారికంగా అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. భక్తుడి విరాళం ఒక చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. తరతరాలుగా భక్తులు స్వామివారిపై చూపిస్తున్న అచంచల భక్తికి, విశ్వాసానికి ఈ కానుక నిదర్శనమని అన్నారు. తిరుమలలో లభించే దివ్యానుభూతి ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. అనంతరం చంద్రబాబు తన అర్ధాంగి భువనేశ్వరితో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన కుటుంబ సభ్యులు మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అమరావతి సమీపంలోని ఉండవల్లిలో ఉన్న ఎంపీయూపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, కుమారుడు, మంత్రి నారా లోకేశ్, కోడలు నారా బ్రాహ్మణి తమ ఓటు వేశారు.ఓటు వేసిన అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. బాధ్యత గల ప్రతి పౌరుడూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన నాయకులను ఎన్నుకుంటేనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఓటు వేసినప్పుడే ప్రజలకు ఎన్నుకున్న ప్రతినిధులను ప్రశ్నించే నైతిక హక్కు లభిస్తుందని స్పష్టం చేశారు. ఓటర్లు డబ్బుకు ఆశపడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో రెండో విడత పురపాలక ఎన్నికల్లో భాగంగా నేడు శ్రీకాకుళం, రాజమండ్రి, కాకినాడ, మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్లకు పోలింగ్ జరుగుతోంది. ఇదే సమయంలో 26 జిల్లాల్లో వేలాది గ్రామ పంచాయతీలకు తొలి విడత ఎన్నికలు కూడా నిర్వహిస్తున్నారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల దశల్లో అధికార టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మంచి ఫలితాలు సాధించిన విషయం తెలిసిందే.డబ్బు, సంపద, హోదా ఎప్పటికీ శాశ్వతం కాదు.. ఆధ్యాత్మికత, ధర్మం, సేవా భావమే మనిషికి అసలైన సంతృప్తిని, సంతోషాన్ని ఇస్తాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచంలో ఎంతోమంది బిలియనీర్లు, ట్రిలియనీర్లు ఉన్నారని... కానీ సంపాదించిన సంపదను సద్వినియోగం చేసుకునే అదృష్టం కొందరికే దక్కుతుందన్నారు. ఆ కోవలోనే నిలిచి తమ దాతృత్వాన్ని చాటుకున్న చెన్నైకు చెందిన వర్ధమాన్ జైన్, రాధికా జైన్ దంపతులు అందరికీ ఆదర్శంగా ఉన్నారని సీఎం చంద్రబాబు కొనియాడారు. గురువారం తిరుమల శ్రీవారికి చెన్నైకు చెందిన జైన్ దంపతులు రూ.206 కోట్ల విలువైన 121 కిలోల బంగారు, వజ్రాభరణాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సతీసమేతంగా పాల్గొన్నారు. టీటీడీ అర్చకులు, అధికారులు ఈ ఆభరణాలను స్వీకరించారు. అనంతరం ధాతలైన జైన్ దంపతులతో కలిసి సీఎం తిరుమలలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... తిరుమల పవిత్ర క్షేత్రంలో ఒక అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైందని, ఇందులో తాను భాగస్వామి కావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రతిరోజూ శ్రీవారికి 120 కిలోల బంగారు ఆభరణాలు అలంకరిస్తారని, దేవుని ఆదేశంతోనే 121 కిలోల బంగారు, వజ్రాభరణాలను సమర్పించామని జైన్ దంపతులు చెప్పడం వారి భక్తికి నిదర్శనమన్నారు. పూర్వం పల్లవ, చోళ, చేర, పాండ్య రాజులతో పాటు మైసూర్, మరాఠా రాజులు ఆలయాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.

ఏపీలో పంటల బీమా దరఖాస్తులు 2.3 రెట్లు పెరిగాయి

అచ్చెన్నాయుడు మండిపడ్డారు. గురువారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. ఖరీఫ్-2025తో పోలిస్తే ఖరీఫ్-2026లో పంటల బీమా నమోదు రెట్టింపు పైగా పెరిగిందని.. ఇది కూటమి ప్రభుత్వ చర్యలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ఖరీఫ్-2026లో సాగైన 31.01 లక్షల హెక్టార్లలో 17.07 లక్షల హెక్టార్లు (55.05 శాతం) బీమా పరిధిలోకి వచ్చాయని వివరించారు. పంటల బీమా చేసిన విస్తీర్ణ పరంగా దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆరో స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు.ఖరీఫ్-2025లో 18.88 లక్షలుగా ఉన్న బీమా దరఖాస్తులు ఖరీఫ్-2026లో 44.09 లక్షలకు పెరిగి 2.3 రెట్ల వృద్ధి నమోదైందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రుణం పొందని రైతుల దరఖాస్తులు 2 లక్షల నుంచి 25.27 లక్షలకు పెరిగి 12.6 రెట్ల వృద్ధి సాధించాయని తెలిపారు. బీమా విస్తీర్ణం 7.67 లక్షల నుంచి 17.07 లక్షల హెక్టార్లకు, బీమాలో చేరిన రైతుల సంఖ్య 7.43 లక్షల నుంచి 17.10 లక్షలకు పెరిగిందని చెప్పారు. 2026 జూలై 29-31 వరకు నిర్వహించిన ఇంటింటి ప్రచారం, రైతు సేవా కేంద్రాల పర్యవేక్షణ ఇందుకు దోహదపడ్డాయని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో పంటల బీమా ప్రీమియం బకాయిలు పేరుకుపోవడం వల్లే రైతులకు పరిహారం అందడంలో ఇబ్బందులు తలెత్తాయని మంత్రి అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బకాయిలను విడతలవారీగా చెల్లించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో రూ.3,000 కోట్ల కార్యాచరణ రూపొందించామని స్పష్టం చేశారు. 2026-27లో రూ.500 కోట్లు, 2027-28లో రూ.1,000 కోట్లు, 2028-29లో రూ.1,500 కోట్లు చెల్లించేందుకు కేంద్ర వ్యవసాయ శాఖ ఆమోదం తెలిపిందని తెలిపారు. రాష్ట్ర వాటా అందిన వెంటనే పెండింగ్ క్లెయిమ్‌ల

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన

ఎంపీడీవో శ్రీనివాసరావు



ప్యాపిలి, నవంబర్ 26 (సీమ కిరణం న్యూస్) : గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లను జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఎంపీడీవో శ్రీనివాసరావు పరిశీలించారు. ఇందులో భాగంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి సౌకర్యాలు, ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. ఈ పరిశీలనలో డిప్యూటీ ఎంపీడీవో వై. ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి ఎం. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డోన్ లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



డోన్ టౌన్, నవంబర్ 26,(సీమ కిరణం న్యూస్): డోన్ పట్టణంలోని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మరియు సిబ్బంది రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించి, రాజ్యాంగ పీఠికను పఠించారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డోన్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జఫ్రుల్లా, హెడ్ కానిస్టేబుళ్లు కె. నాగ రాజు, వెంకట రమణ, కానిస్టేబుల్ ఇందుమతి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

70వ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో డోన్ క్రీడాకారుల ప్రతిభ

బంగారు పతక విజేతలను సత్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ కోట్ల సుజాతమ్మ



డోన్ టౌన్, నవంబర్ 26,(సీమ కిరణం న్యూస్): 70వ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడా పోటీల్లో డోన్ పట్టణానికి చెందిన క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా విజేతలు ఎం. వరుంతేజ్, చంద్ర, రఫీ, నాని, మనోహర్‌లను డోన్ మున్సిపల్ చైర్‌పర్సన్ కోట్ల సుజాతమ్మ ఘనంగా సత్కరించారు.క్రీడాకారుల విజయం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేస్తూ వారి ప్రతిభను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి డోన్ పట్టణానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వీరి విజయాలు ఇతర యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొంటూ విజేతలందరికీ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

పాతపేట ఉన్నత పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం





డోన్ టౌన్, నవంబర్ 26 ,(సీమ కిరణం న్యూస్): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాతపేట నందు ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రామ పద్మనాభయ్య అధ్యక్షతన 'భారత రాజ్యాంగ దినోత్సవ' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పద్మనాభయ్య మాట్లాడుతూ.. మన భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైనదని, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం డాక్టర్ చిట్యాల దేవేంద్రప్ప మాట్లాడుతూ.. మన రాజ్యాంగ విశిష్టతను వివరించారు. ఎంతో మంది మేధావుల కృషితో ఈ రాజ్యాంగాన్ని రాయడానికి సరిగ్గా 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల సమయం పట్టిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.ఎస్. మాధవి మేడం , జె. ఆదినారాయణ, డి. కుళ్లాయప్ప, సుధాకర్, మునీరాజు, నవీన్, అలిపీరా, కరిష్మా మేడం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ కార్యకర్త నాయకంటి మోస మృతి..


నాయకంటి మోస మృతదేహానికి నివాళులర్పించిన బొమ్మన రమాకాంత్ రెడ్డి, టి. బలరాం గౌడ్





కర్నూలు ప్రతినిధి, నవంబర్ 26 (సీమకిరణం న్యూస్): తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త, వెల్దుర్తి గ్రామంలోని 15వ వార్డుకు చెందిన నాయకంటి మోస గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న టీడీపీ నాయకులు బొమ్మన రమాకాంత్ రెడ్డి, టి. బలరాం గౌడ్ మృతదేహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకంటి మోస కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. టీడీపీకి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, కష్టకాలంలో తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. నాయకంటి మోస ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

క్రీడాకారులకు టీ-షర్ట్స్ పంపిణీ చేసిన డాక్టర్. శంకర్ శర్మ



కర్నూలు ప్రతినిధి, నవంబర్ 26 (సీమకిరణం న్యూస్): క్రీడల్లో జాతీయ స్థాయిలో కర్నూలుకు పేరు తీసుకుని రావాలని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ క్రీడాకారులను కోరారు. కర్నూలు నగరంలోని గాయత్రి ఎస్టేట్ లో ఉన్న గురుదత్త పాలీక్లినిక్ లో రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు డాక్టర్. శంకర్ శర్మ అభినందించి వారికి టీ-షర్ట్స్ పంపిణీ చేశారు. రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలు ఈనెల 28,29 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్నాయి. ఈసందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ బాక్సింగ్ క్రీడా ఎంతో ప్రాచీనమైన మార్షల్ ఆర్ట్స్ గేమ్ అన్నారు. బాక్సింగ్ క్రీడ గొత్పతనాన్ని మరియు చరిత్రను డాక్టర్. శంకర్ శర్మ వివరించారు. బాక్సింగ్ ఆడే క్రీడాకారులు ఎంతో జాగ్రత్తలు వహించాలన్నారు. బాక్సింగ్ ఆడడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. మైక్ టైసన్ కు బాక్సింగ్ క్రీడలో మంచి గుర్తింపు వచ్చిందని డాక్టర్. శంకర శర్మ తెలిపారు. కర్నూలు క్రీడాకారులు బాక్సింగ్ లో మంచిగా రాణించి పథకాలు తీసుకుని రావాలని కోరారు. ఈకార్యక్రమం లో బాక్సింగ్ అసోసియేషన్ కర్నూలు నాయకులు టీ. తేజ, టీ. వెంకటేశ్వర్లు, టీ. అజయ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

జాతీయ కౌన్సిల్‌కు ఎన్నికైన అంగన్వాడీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే. లలితమ్మ

ఏఐటీయూసీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా ఎన్నిక..అంగన్వాడీ సంఘం నాయకుల హర్షం



కర్నూలు ప్రతినిధి, నవంబర్ 26 (సీమకిరణం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంగన్వాడీల సంఘం ప్రధాన కార్యదర్శి జే. లలితమ్మ ఏఐటీయూసీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. బెంగళూరు నగరంలో నవంబర్ 22 నుంచి 26 వరకు నిర్వహించిన ఏఐటీయూసీ 43వ జాతీయ మహాసభల్లో ఆమెను జాతీయ కౌన్సిల్‌కు ఎన్నుకున్నారు. జాతీయ స్థాయిలో కీలక బాధ్యతకు జే. లలితమ్మ ఎన్నిక కావడం పట్ల అంగన్వాడీల జిల్లా, మండల సంఘం నాయకులు, సీపీఐ మండల కార్యదర్శి కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లలితమ్మకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె ఎన్నిక అంగన్వాడీల ఉద్యమానికి మరింత బలం చేకూరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంఘం తరఫున అంగన్వాడీల సమస్యలు, హక్కుల సాధన కోసం ఆమె మరింత సమర్థవంతంగా కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

ఆర్యవైశ్యులంతా ఒక్కటై రమేష్ శెట్టిని గెలిపించండి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య

ఆర్యవైశ్యుల ఐక్యతే రమేష్ శెట్టి విజయానికి బలం

ఆర్యవైశ్యుల ఐకమత్యంతో తిరువీధి రమేష్ శెట్టికి భారీ మెజారిటీ అందించండి



రమేష్ శెట్టికి భారీ మెజారిటీ లక్ష్యం.. ఐకమత్యంతో ప్రచారంలోకి దిగిన ఆర్యవైశ్య ప్రముఖులు

కర్నూలు ప్రతినిధి, నవంబర్ 26 (సీమకిరణం న్యూస్): వెల్దుర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థి తిరువీధి రమేష్ శెట్టికి ఆర్యవైశ్యులందరూ ఐకమత్యంతో మద్దతుగా నిలిచి, అధిక మెజారిటీతో గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య పిలుపునిచ్చారు. చిన్న చిన్న మనస్పర్థలు ఉంటే వాటన్నింటినీ పక్కనపెట్టి, ఎన్నికల ప్రచారంలో ఆర్యవైశ్యులంతా ఒకే తాటిపైకి వచ్చి సమిష్టిగా పనిచేయాలని ఆయన కోరారు. తిరువీధి రమేష్ శెట్టికి మద్దతుగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు పాల్గొని ఆయన విజయానికి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘం ఐకమత్యమే బలమని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు తిరువీధి వంశీధర్, మల్లికార్జున ఫర్నిచర్ యజమాని రాజా గోపాల్, తిరువీధి రాంప్రసాద్, తిరువీధి సుధీంద్ర, అమ్మవారిశాల గౌరవ అధ్యక్షుడు సముద్రాల శ్రీరాములు, ఒంగోలు సాయి తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



రాజ్యాంగ పీఠికను సామూహికంగా పఠించిన వైద్య సిబ్బంది..

ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతిజ్ఞ

కర్నూలు వైద్యం, నవంబర్ 26 (సీమకిరణం న్యూస్): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గురువారం వేడుకలు నిర్వహించారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన నవంబర్ 26వ తేదీ సందర్భంగా ఆసుపత్రిలోని



డయాగ్నస్టిక్ బ్లాక్‌లో సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ పీఠిక (ప్రీఅంబుల్) పఠన కార్యక్రమం చేపట్టారు. డా. ఎం.వి. కిరణ్ కుమార్, సీ.ఎస్.ఆర్.ఎం.ఓ డా. పి. పద్మజ, డా. వి. పద్మజ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది సామూహికంగా రాజ్యాంగ పీఠికను పఠిస్తూ, రాజ్యాంగం ప్రతిపాదించిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మౌలిక విలువలను గౌరవిస్తూ, వాటి



పరిరక్షణకు తమ నిబద్ధతను చాటుకున్నారు. రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ, సామాజిక న్యాయం, సమానత్వం, మానవ హక్కుల పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి పౌరుడు తన హక్కులు, బాధ్యతలు, రాజ్యాంగ విలువలపై అవగాహన కలిగి ఉండాలని కార్యక్రమంలో సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది, ఆసుపత్రి అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం

భక్తులు పాల్గొనాలని ఆలయ కమిటీ ఆహ్వానం

వెల్దుర్తి జర్నలిస్ట్ కాలనీలో 27న గౌరీ సమేత కేదారేశ్వర స్వామి ఆలయంలో కల్యాణం,

మాలాధారణ స్వాములకు, భక్తులకు అన్నదానం



కర్నూలు ప్రతినిధి, నవంబర్ 26 (సీమకిరణం న్యూస్): వెల్దుర్తి పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో వెలసిన శ్రీ గౌరీ సమేత కేదారేశ్వర స్వామి ఆలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ నెల 27వ తేదీ శుక్రవారం స్వామివారి కల్యాణం జరపనున్నట్లు పేర్కొంది. ఆరుద్ర నక్షత్రం పరమశివునికి అత్యంత పవిత్రమైన రోజుగా భావించడంతో ఈ సందర్భంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ వెల్లడించింది. ఆలయ ప్రధాన పురోహితులు యార్లపాటి శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య కల్యాణ కార్యక్రమం జరగనుంది. కల్యాణ మహోత్సవానికి విచ్చేసే మాలాధారణ స్వాములతో పాటు భక్తులందరికీ అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని శివపార్వతుల ఆశీస్సులు పొందాలని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది.

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలి : దాదిపోగు నవీన్ మాదిగ

కర్నూలు ప్రతినిధి, నవంబర్ 26 (సీమకిరణం న్యూస్): భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి పౌరుడు కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ దాని విలువలు, ఆశయాలకు కట్టుబడి ఉండాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వెల్దుర్తి పాత బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన దాదిపోగు నవీన్ మాదిగ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పిస్తూ స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవంతో జీవించే మార్గాన్ని చూపిందన్నారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని, 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగంగా భారత రాజ్యాంగం ప్రత్యేక గుర్తింపు పొందిందని కొనియాడారు. భారతదేశం అనేక మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు, సంప్రదాయాల సమ్మేళనమని పేర్కొన్నారు. ఇలాంటి వైవిధ్యభరితమైన దేశంలో కుల, మత విభేదాలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పిస్తూ వారి అభ్యున్నతికి పాలకులు కృషి చేయాలని సూచించారు. దేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదగాలంటే ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి నడుచుకోవాలని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడంతో పాటు దాని ఆశయాలు, విలువలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, భవిష్యత్ తరాలకు రాజ్యాంగ స్ఫూర్తిని అందించాలని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు నడుం బిగించాలని దాదిపోగు నవీన్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా



నాయకులు టైలర్ రాముడు, దానియేలు, టైలర్ కృష్ణ, మండల నాయకులు పుల్లయ్య, ఇజ్రాయిల్, ఆంజనేయులు, గడ్డ మద్దిలేటి, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మేయర్ల సదస్సులో పాల్గొన్న కర్నూలు మేయర్, కమిషనర్

ముంబైలో మూడు రోజుల పాటు నిర్వహించిన 3వ ప్రపంచ మేయర్ల సదస్సు

పాల్గొన్న మేయర్ బొల్లెద్దుల విజయ ప్రత్యూష, కమిషనర్ చల్లా ఓబులేసు

ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్





కర్నూలు ప్రతినిధి, నవంబర్ 26 (సీమకిరణం న్యూస్): అఖిల భారత స్థానిక స్వపరిపాలన సంస్థ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముంబైలోని ఫెయిర్‌మాంట్ హోటల్‌లో నిర్వహిస్తున్న 3వ ప్రపంచ మేయర్ల సదస్సులో కర్నూలు నగరపాలక సంస్థ మేయర్ బొల్లెద్దుల విజయ ప్రత్యూష, కమిషనర్ చల్లా ఓబులేసు రెండో రోజు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, అఖిల భారత స్థానిక స్వపరిపాలన సంస్థ అధ్యక్షుడు రంజిత్ ఎస్. చవాన్, డైరెక్టర్ జనరల్ డాక్టర్ జైరాజ్ ఫాటక్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సదస్సులో 2047 నాటికి నగరాల అభివృద్ధి, కృత్రిమ మేధస్సుతో పట్టణ పాలన, ఘన వ్యర్థాల నిర్వహణ, వాతావరణ మార్పులను ఎదుర్కోవడం, సురక్షిత నగరాల నిర్మాణం, నదీ తీర ప్రాంతాల అభివృద్ధి, ఆధునిక రవాణా వ్యవస్థలు, పర్యావరణహిత మౌలిక వసతులు వంటి అంశాలపై వివిధ సమావేశాలు నిర్వహించారు. దేశ, విదేశాలకు చెందిన మేయర్లు, పట్టణ పాలన నిపుణులు, ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

ఐసిఐసిఐ బ్యాంక్ ఆఫ్ బరోడాతో సహా 4 బ్యాంకులపై ఆర్‌బీఐ భారీ జరిమానా

రిజర్వ్ బ్యాంక్ ఈ చర్య బ్యాంకుల ఏ సేవపైనా ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. బ్యాంకుల అన్ని సేవలు కొనసాగుతాయి. కస్టమర్లు తమ బ్యాంకింగ్ సంబంధిత పనులన్నింటినీ సులభంగా పూర్తి చేసుకోగలుగుతారు. బ్యాంకుల పనితీరును ఆర్‌బీఐ పర్యవేక్షిస్తూనే ఉంటుంది. ఏదైనా అవకతవకలు.. దేశంలోని నాలుగు బ్యాంకులపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ కఠిన చర్యలు తీసుకుంది. నియంత్రణ నిబంధనలను పాటించడంలో లోపాలకు గాను ఐసిఐసిఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాతో సహా నాలుగు బ్యాంకులపై జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ శుక్రవారం తెలిపింది. ఈ బ్యాంకులు కొన్ని బ్యాంకింగ్ మార్గదర్శకాలను ఉల్లంఘించాయి. దీని కారణంగా ఆ బ్యాంకులపై చర్యలు తీసుకుంది. 'బ్యాంకుల్లో సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్', 'మీ కస్టమర్‌ను తెలుసుకోండి 'క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డుల జారీ, ప్రవర్తన'పై జారీ చేసిన కొన్ని ఆదేశాలను పాటించనందుకుబ్యాంక్‌కు రూ. 97.80 లక్షల జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ తెలిపింది.

బ్యాంక్ ఆఫ్ బరోడా:

'బ్యాంకులు అందించే ఆర్థిక సేవలు' 'బ్యాంకుల్లో కస్టమర్ సేవ'పై కొన్ని ఆదేశాలను పాటించనందుకు బ్యాంక్ ఆఫ్ బరోడాపై రూ. 61.40 లక్షల జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ మరో ప్రకటనలో తెలిపింది.

ఐడీబీఐ బ్యాంకుకు 31 లక్షల జరిమానా

కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా పొందిన వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాల కోసం స్వల్పకాలిక రుణాల కోసం వడ్డీ సబ్సిడీ పథకంపై కొన్ని ఆదేశాలను పాటించనందుకు బ్యాంక్ లిమిటెడ్‌పై కేంద్ర బ్యాంకు రూ.31.8 లక్షల జరిమానా విధించింది.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు జరిమానా:

కేవైసీ సంబంధిత సూచనలను పాటించనందుకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు ఆర్బీఐ రూ. 31.80 లక్షల జరిమానా విధించింది. అన్ని సందర్భాల్లోనూ జరిమానా నియంత్రణ సమ్మతిలో లోపాలపై ఆధారపడి ఉంటుందని ఆర్బీఐ తెలిపింది.

ఆర్‌బీఐ పనితీరును పర్యవేక్షిస్తుంది:

రిజర్వ్ బ్యాంక్ ఈ చర్య బ్యాంకుల ఏ సేవపైనా ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. బ్యాంకుల అన్ని సేవలు కొనసాగుతాయి. కస్టమర్లు తమ బ్యాంకింగ్ సంబంధిత పనులన్నింటినీ సులభంగా పూర్తి చేసుకోగలుగుతారు. బ్యాంకుల పనితీరును ఆర్‌బీఐ పర్యవేక్షిస్తూనే ఉంటుంది. ఏదైనా అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటుంది. ఆర్‌బీఐ ఇప్పటికే అనేక బ్యాంకులపై ఇలాంటి జరిమానాలు విధించింది..

ప్యాకేజ్ తీసుకోలేదంటూ
రేణు దేశాయ్ చేసిన పోస్ట్ వైరల్

బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత గురించి రేణు దేశాయ్ పోస్ట్

చాలా కాలం తర్వాత ఒక స్ట్రాంగ్ ఉమన్ ను చూశానని వ్యాఖ్య

ఈ కామెంట్ చేయడానికి ప్యాకేజ్ తీసుకోలేదని కామెంట్



రేణు దేశాయ్ సోషల్ మీడియాలో చేసిన ఒక పొలిటికల్ పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. ఈ ఎన్నికల్లో హైదరాబాద్ ఎంపీ స్థానం నుంచి బీజేపీ తరపున మాధవీలత పోటీ చేస్తున్నారు. ఆమెకు మద్దతుగా రేణు దేశాయ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. మాధవీలత ఫొటోను షేర్ చేసిన రేణు... చాలా కాలం తర్వాత ఒక స్ట్రాంగ్ ఉమన్ ని చూశామని చెప్పారు. ఈ పోస్ట్ పెట్టడానికి తాను ఎవరి నుంచి ప్యాకేజ్ తీసుకోలేదని కామెంట్ చేశారు. ఆమె గురించి తన అభిప్రాయాన్ని చెప్పాలనుకున్నానని... ఆ విషయాన్ని చెప్పానని అన్నారు. రేణు చేసిన ఈ కామెంట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ప్యాకేజ్ గురించి ఆమె మాట్లాడటంపై కొందరు మండిపడుతున్నారు. పవన్ ను ఉద్దేశించి ఆమె కామెంట్ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఆమె చేసిన కామెంట్లు విమర్శలకు తావిచ్చాయి. పవన్ ను టార్గెట్ చేస్తూనే ఆమె పరోక్షంగా కామెంట్లు చేస్తున్నారని పవన్ అభిమానులు, జనసేన కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆర్బీఐ ఎఫెక్ట్.. ఒకే రోజు రూ.10,800 కోట్లు నష్టపోయిన ఉదయ్ కోటక్

కోటక్ మహింద్రా బ్యాంక్‌పై ఆర్బీఐ ఆంక్షల నేపథ్యంలో గురువారం భారీగా పతనమైన షేర్లు

13 శాతం మేర కుంగుబాటు.. ఆ ప్రభావంతో కరిగిన ఉదయ్ కోటక్ సంపద

కోటక్ మహింద్రా బ్యాంక్‌లో దాదాపు 26 శాతం వాటా కలిగివున్న ఉదయ్ కోటక్



బ్యాంకింగ్ ఐటీ వ్యవస్థలో లోపాలు, గత రెండేళ్లలో పాలనాపరమైన సమస్యలను గుర్తించామని.. ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ విధానాల్లో కొత్త కస్టమర్లను చేర్చుకోవద్దంటూ కోటక్ మహింద్రా బ్యాంక్‌పై ఆర్బీఐ బుధవారం విధించిన ఆంక్షలు ఆ బ్యాంక్ ఈక్విటీ షేర్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గురువారం ఒక్క రోజే ఆ బ్యాంక్ షేర్లు ఏకంగా 13 శాతం మేర పతనమయ్యాయి. ఫలితంగా బ్యాంక్‌లో సుమారు 26 శాతం వాటా కలిగివున్న అధినేత ఉదయ్ కోటక్ ఒక్క రోజులోనే ఏకంగా రూ.10,800 కోట్ల సంపదను నష్టపోయారు. ఆసియాలోనే అత్యంత ధనిక బ్యాంకర్‌గా ఉదయ్ కోటక్‌కు ఆర్బీఐ ఆంక్షలు రూపంలో అతిపెద్ద సవాలు ఎదురైంది. ఫలితంగా ఆయన సంపదలో గురువారం భారీ క్షీణతకు దారితీసింది.బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ సూచీ ప్రకారం గురువారం (ఏప్రిల్ 24) ఉదయ్ కోటక్ సంపద 14.4 బిలియన్ డాలర్ల నుంచి %వి%1.3 బిలియన్లకు తగ్గింది. మరోవైపు మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా మార్కెట్ ప్రత్యర్థి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ తొలిసారి కోటక్ మహింద్రా బ్యాంక్‌ను అధిగమించింది.కాగా ఆర్బీఐ ఆంక్షల నేపథ్యంలో ఉదయ్ కోటక్ గురువారం కీలక ప్రకటన చేశారు. బ్యాంక్‌కు ఐటీ వ్యవస్థలను బలోపేతం చేయడానికి కొత్త సాంకేతికతలను ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకున్నామని, బ్యాలెన్స్ సంబంధిత సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ఆర్‌టీఐ సహకారంతో పనిచేయనున్నామని తెలిపారు. ఈ ప్రకటన అనంతరం కంపెనీ షేర్లు కాస్త కోలుకున్నాయి.

అప్పటిదాకా జగన్ బ్యాండెయిడ్ తియ్యడు..



వివేకా కుమార్తె సునీత వీడియోను షేర్ చేసిన నారా లోకేశ్‌గాయం త్వరగా మానేలా గాలి పారేందుకు సీఎం బ్యాండెయిడ్‌ను వాడొద్దన్న సునీత ఎన్నికలు అయ్యేదాకా జగన్ బ్యాండెయిడ్ తీయరంటూ లోకేశ్ సెటైర్‌ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుండటంతో జగన్ గులకరాయి డ్రామాకు తెరతీశారని ఆరోపిస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మరోసారి ఏపీ సీఎంపై విమర్శలు ఎక్కుపెట్టారు. వివేకా కుమార్తె సునీత డాక్టర్‌గా ఇచ్చిన సలహా తాలూకు వీడియోను ఆయన షేర్ చేశారు. వీడియోలో సునీత మాట్లాడుతూ ఓ డాక్టర్‌గా తాను జగన్‌కు ఓ సలహా ఇవ్వదలుచుకున్నట్టు తెలిపారు. దెబ్బలు తగిలిన చోట నిత్యం బ్యాండెయిడ్ పెట్టుకుంటే గాయం మానేందుకు చాలా సమయం పడుతుందని తెలిపారు. సెప్టిక్ అయ్యేందుకు కూడా ఛాన్సు ఉంటుందని అన్నారు.బ్యాండెయిడ్ తీసేస్తే గాలి పారి గాయం త్వరగా మానుతుందని చెప్పారు. జగన్‌కు సరైన వైద్య సలహా అందుతున్నట్టు లేదని అభిప్రాయపడ్డారు. ఓ డాక్టర్‌గా ఇది చూసి తనకు బాధేస్తోందని చెప్పారు. కాబట్టి, బ్యాండెయిడ్ పెట్టుకోవద్దని జగన్‌కు సూచించారు. ఈ వీడియోను షేర్ చేసిన నారా లోకేశ్ జగన్‌పై సెటైర్లు పేల్చారు. ఎన్నికలయ్యే వరకూ సీఎం తన బ్యాండెయిడ్ తొలగించరని, ఇది తన ఛాలెంజ్ అని ఎద్దేవా చేశారు.

చెల్లి గురించి సీఎం జగన్ ఇలా మాట్లాడారంటే సంస్కారం ఉన్నట్టా?

పులివెందుల సభలో షర్మిలపై సీఎం జగన్ వ్యాఖ్యలు

చెల్లెలు కట్టుకున్న చీర గురించి సభలో మాట్లాడడం ఎంత దారుణమన్న షర్మిల

నిందితుడికే మళ్లీ కడప టికెట్ ఇచ్చారంటూ ఆగ్రహం



పులివెందుల సభలో సీఎం జగన్ చేసిన వ్యాఖ్యల పట్ల రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. చెల్లెలు కట్టుకున్న చీర గురించి సీఎం జగన్ సభలో మాట్లాడడం ఎంత దారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు. పసుపు చీర కట్టుకున్నానని, చంద్రబాబుకు మోకరిల్లుతున్నానని సీఎం హేళనగా అనడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఇన్నాళ్లూ వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో ఇబ్బంది పెట్టాయని, ఇప్పుడు ముఖ్యమంత్రి కూడా మాట్లాడుతున్నారని విమర్శించారు. చెల్లి గురించి ఇలా మాట్లాడారంటే సభ్యత, సంస్కారం ఉన్నట్టా? అని షర్మిల ప్రశ్నించారు. వివేకాపైనా జగన్ అనుచిత వ్యాఖ్యలు చేశారని షర్మిల ఆరోపించారు. అవినాశ్ రెడ్డి చిన్నపిల్లవాడు అంట... మేము అవినాశ్ రెడ్డి భవిష్యత్తును నాశనం చేస్తున్నామంట అని వ్యాఖ్యానించారు.అవినాశ్ రెడ్డి మంచివాడని నమ్ముతున్నానని జగన్ చెప్పడం అన్యాయమని అన్నారు. సీబీఐ సహా సాక్ష్యాధారాలన్నీ అవినాశ్ నిందితుడు అని చెబుతున్నాయని, నిందితుడికే మళ్లీ కడప టికెట్ ఇవ్వడం దారుణమని షర్మిల వ్యాఖ్యానించారు.

బిజీబిజీ ఎన్నికల ప్రచారంలో మానవత్వం చాటుకున్న సీఎం రేవంత్ రెడ్డి

రాజేంద్ర నగర్‌లో రోడ్డు షో నిర్వహిస్తున్న సమయంలో ఘటనఛాతినొప్పితో బాధపడుతున్న వ్యక్తి కోసం కాన్వాయ్‌లోని అంబులెన్స్‌ను పంపించిన ముఖ్యమంత్రిసీఎం రేవంత్ రెడ్డిపై ప్రశంసలుతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. ఛాతి నొప్పితో బాధపడుతున్న వ్యక్తి కోసం తన కాన్వాయ్‌లోని అంబులెన్స్‌ను పంపించారు. ఈ సంఘటన రాజేంద్రనగర్ ప్రాంతంలో రోడ్డు షో నిర్వహిస్తున్న సమయంలో జరిగింది. ముఖ్యమంత్రి రోడ్డు షోకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చారు.ఈ సమయంలో ఓ వ్యక్తి తీవ్రమైన ఛాతి నొప్పితో బాధపడుతున్నాడు. ఇది గమనించిన ముఖ్యమంత్రి అతనికి సహాయం చేయాలని తన కాన్వాయ్‌లోని అంబులెన్స్ సిబ్బందికి సూచించారు. ఓ వైపు బిజీబిజీగా ప్రచారం జరుగుతున్న సమయంలో రేవంత్ రెడ్డి కనబరిచిన తీరుపట్ల అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు.


సుమారు రూ. 8.3 లక్షలు లభిస్తాయని వేలం సంస్థ అంచనా

17 ఏళ్ల వయసులో 1979లో ఉద్యోగం కోసం డాక్యుమెంట్ పై సంతకం చేసిన డయానా

వెంటనే ఉద్యోగం లభిస్తుందనే ఉద్దేశంతో ఆమె వయసును ఒక ఏడాది పెంచి చూపి ఉండొచ్చన్న బీబీసీ

వేలంలో భారీ ధర పలకనున్న ప్రిన్సెస్ డయానా తొలి వర్క్ కాంట్రాక్ట్

ప్రిన్సెస్ డయానా నాటి వేల్స్ యువరాజుతో పెళ్లికి రెండేళ్ల ముందు ఉద్యోగం కోసం సంతకం చేసిన తొలి వర్క్ కాంట్రాక్ట్ డాక్యుమెంట్ భారీ ధర పలకనుంది. యూకేలో జరగనున్న వేలంలో దీనికి సుమారు రూ. 8.3 లక్షల ధర పలకొచ్చని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. 17 ఏళ్ల వయసులో 1979లో డయానా స్పెన్సర్ పేరిట ఆమె ఈ పత్రాన్ని నింపి సంతకం చేసింది. ఇది నల్ల ఇంక్ తో పూరించినట్లు కనిపిస్తోంది. సాల్వ్ యువర్ ప్రాబ్లమ్ లిమిటెడ్ అనే ఏజెన్సీ తరఫున డయానా ఈ డాక్యుమెంట్ ను సమర్పించింది. బీబీసీ కథనం ప్రకారం అందులో డయానా తన డేట్ ఆఫ్ బర్త్ ను కావాలనే 1961కి బదులు 1960 అని రాసింది. అలా చేయడం వల్ల వెంటనే ఉద్యోగం లభిస్తుందని లేదా ఎక్కువ మొత్తం సంపాదించొచ్చని డయానా భావించి ఉంటారని బీబీసీ పేర్కొంది.“మొట్టమొదటి ఉద్యోగం సంపాదించడం ఎవరి జీవితంలోనైనా గొప్ప విషయమే. 20వ శతాబ్దంలో ప్రపంచంలోకెల్లా అత్యంత గుర్తింపు పొందిన వారిలో ఒకరిగా ఆ వ్యక్తి గుర్తింపు సాధించడమనే విషయాన్ని పక్కన పెట్టినా ఇదో గొప్ప సందర్భం” అని ఈ డాక్యుమెంట్ ను వేలం వేయనున్న ఆక్షనియం లిమిటెడ్ ప్రతినిధి ఆడ్రూ స్టోవ్ తెలిపారు. ఈ డాక్యుమెంట్ ను దివంగత యువరాణి తొలి అధికారిక వర్క్ కాంట్రాక్ట్ గా భావిస్తున్నామని చెప్పారు. డయానా పుట్టిన తేదీలో మార్పు గురించి ఆయన స్పందించారు. “దీన్ని కావాలనే ఆమె చేసి ఉంటుందని మా క్లయింట్ కు చెప్పారు. పుట్టిన సంవత్సరాన్ని మార్చడం వల్ల వయసులో ఓ ఏడాది పెద్దగా ఆమె కనిపించే అవకాశం ఉండేది. దీనివల్ల ఆమెకు ఆ ఏజెన్సీ నుంచి ఉద్యోగం పొందే అవకాశం ఎక్కువగా ఉంది. లేదా కనీసం ఎక్కువ జీతం పొందేందుకు ఆమె ఇలా చేసి ఉండొచ్చు. లేకపోతే అది పొరపాటు కూడా అయ్యి ఉండొచ్చు”అని స్టోవ్ అభిప్రాయపడ్డారు.అయితే ఈ కాంట్రాక్ట్ లో ఎలాంటి పని కోసం వెతుకుతున్నానో లేదా ఎంత జీతం ఆశిస్తున్నానో డయానా డాక్యుమెంట్ లో పేర్కొనలేదు. వీలైనంత త్వరగా ఉద్యోగం కావాలని మాత్రమే కోరుకున్నారు. లండన్ కు మారే కొన్ని వారాల ముందే ఆమె ఆ డాక్యుమెంట్ ను నింపారు. అందులో తన చిరునామాను కాడొగన్ ప్లేస్ ఎస్ డబ్ల్యూ1గా పేర్కొన్నారు. కెన్సింగ్టన్ లోని తన సొంత ఫ్లాట్ కోల్ హెర్న్ కోర్ట్ కు మారే కొన్ని నెలల ముందు తాత్కాలికంగా ఆమె అక్కడ నివసించారు.నానీ, చైల్డ్ కేరర్ లాంటి స్వల్పకాల ఉద్యోగాలు చేసేందుకు ఆమె సంతకం చేసిన వర్క్



కాంట్రాక్ట్ గా ఆ డాక్యుమెంట్ ను భావిస్తున్నారు. అంతకుముందు ఆమె అనధికారికంగా తన స్నేహితులు, కుటుంబ సభ్యుల కోసం పనిచేసేవారు.తన చారిటీ పనులు, వ్యక్తిగత జీవితం ద్వారా డయానా ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణగల మహిళల్లో ఒకరిగా నిలిచారు. 1997 ఆగస్టులో జరిగిన ఓ కారు ప్రమాదంలో ఆమె దుర్మరణం చెందారు. అప్పటికి ఆమె కుమారులు ప్రిన్స్ విలియం వయసు 15 ఏళ్లుకాగా చిన్న కుమారుడు ప్రిన్స్ హ్యారీ వయసు 12 ఏళ్లు.

పాక్ జర్నలిస్టుకు గట్టి షాకిచ్చిన అమెరికా.. అది భారత్ స్వవిషయమని స్పష్టీకరణ

భారత ఎన్నికల కవరేజీకి ఆస్ట్రేలియా జర్నలిస్టుకు ఎందుకు అనుమతి దక్కలేదన్న పాక్ జర్నలిస్టు

ఈ విషయమై భారత అధికారులే స్పందిస్తారన్న అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి


భారత్ వీసా విధానంపై తాము మాట్లాడబోమని స్పష్టీకరణ

దేశంలోకి ఎవరిని అనుమతించాలనేది భారత్ స్వవిషయమని వ్యాఖ్య



భారత్‌లో సార్వత్రిక ఎన్నికల కవరేజీకి విదేశీ జర్నలిస్టును కేంద్ర ప్రభుత్వం ఎందుకు అనుమతించలేదన్న పాక్ జర్నలిస్టు ప్రశ్నకు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి గట్టి షాకిచ్చారు. ఇది తమ పరిధిలోని అంశం కాదని స్పష్టం చేశారు. దేశంలోకి ఎవరిని అనుమతించాలనేది భారత్ స్వవిషయమని తేల్చి చెప్పారు. “తన వీసా విధానంపై భారత్ మాట్లాడుతుంది. ఈ విషయంలో మేము ఎటువంటి అభిప్రాయాలు వ్యక్తీకరించలేము” అని విదేశాంగ శాఖ ప్రతినిధి వేదాంత్ పటేల్ స్పష్టం చేశారు. అయితే, ప్రజాస్వామ్య పరిరక్షణకు పత్రికాస్వేచ్ఛ కీలకమని వేదాంత్ పటేల్ వ్యాఖ్యానించారు. “పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్య మనుగడకు కీలకమని అన్ని దేశాలకు మేము చెబుతూ ఉంటాం. అందుకే మేము నిత్యం జర్నలిస్టుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంటాం. కానీ ఈ విషయంలో భారత అధికారులు స్పందించడం ఉపయుక్తం” అని ఆయన అన్నారు. ఎన్నికల కవరేజీకి తనను అనుమతించలేదంటూ ఆస్ట్రేలియా బ్రాడ్‌కాస్టింగ్ నెట్వర్క్ జర్నలిస్టు అవని దియాస్ ఆరోపించిన విషయం తెలిసిందే. తనను దేశాన్ని వీడేలా చేశారని చెప్పి ఆమె ఆస్ట్రేలియా వెళ్లిపోయారు. అయితే, ప్రభుత్వ వర్గాలు మాత్రం ఆమె ఆరోపణలను ఖండించాయి. అవి తప్పుదారి పట్టించేలా ఉన్నాయని, అవన్నీ అవాస్తవాలని స్పష్టం చేశాయి. వీసా నిబంధనల్లో వృత్తిపరమైన అంశాలకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలను అవని ఉల్లంఘించినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఎన్నికల కవరేజీ కోసం ఆమె వీసాను పొడిగిస్తామని కూడా భరోసా ఇచ్చినట్టు తెలిపాయి. ఎన్నికల కవరేజీకి అనుమతివ్వలేదన్న ఆరోపణలు కూడా అవాస్తవమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పోలింగ్ బూత్‌ల బయట విషయాలపై రిపోర్టింగ్ చేసేందుకు వీసాలు కలిగిన జర్నలిస్టులందరికీ అనుమతి ఉందని పేర్కొన్నాయి.

మూడు భారతీయ కంపెనీలపై అమెరికా ఆంక్షలు



ఇరాన్ ఆయుధాలను రష్యాకు అక్రమంగా పంపిణీ చేయడంలో సహకరించడమే కారణమన్న అగ్రరాజ్యం

మొత్తం 12కు పైగా కంపెనీలు, వ్యక్తులపై ఆంక్షల వేటు

అక్రమ వాణిజ్యంలో పాలుపంచుకున్నారని మండిపాటు

తమ పట్ల దూకుడు వైఖరితో వ్యవహరిస్తున్న ఇరాన్‌కు చెందిన ఆయుధాలను అక్రమంగా రష్యాకు చేరవేయడంలో సాయపడ్డారనే కారణంతో పలు కంపెనీలు, వ్యక్తులు, నౌకలపై అమెరికా ఆంక్షలు విధించింది. అక్రమ వాణిజ్యంలో వీరు పాలుపంచుకున్నారని పేర్కొంది. ఉక్రెయిన్‌లో యుద్ధం చేస్తున్న రష్యాకు ఇరాన్ మానవరహిత వైమానిక వాహనాలను అందజేసిందని అమెరికా ప్రస్తావించింది. అమెరికా గురువారం తీసుకున్న ఈ నిర్ణయంలో 12కు పైగా కంపెనీలపై ఆంక్షలు విధించగా అందులో 3 భారతీయ కంపెనీలు ఉన్నాయి. రష్యాకు అక్రమంగా ఆయుధాలను చేరవేయడంలో ఇరాన్ మిలిటరీ విభాగం ‘సహారా థండర్’ కీలక పాత్ర పోషించిందని పేర్కొంది. కాగా హిజ్బుల్లా, హమాస్, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ వంటి ఉగ్రవాద గ్రూపులకు మద్దతు ఇస్తున్నందుకు ఇరాన్‌పై అమెరికా ఆగ్రహంగా ఉన్న విషయం తెలిసిందే.ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధానికి రహస్య వికాయాలను సులభతరం చేయడంలో, ఆర్థిక సహాయం అందించడంలో ఈ కంపెనీలు, వ్యక్తులు, నౌకలు ప్రధాన పాత్ర పోషించాయని అమెరికా ట్రెజరీ విభాగం ప్రకటన విడుదల చేసింది. కాగా ఉక్రెయిన్‌లో తమ యుద్ధ అవసరాల కోసం ఉత్తరకొరియా, ఇరాన్ వంటి ఇతర దేశాల నుంచి రష్యా ఆయుధాలను సమకూర్చుకుందని అమెరికా ఆరోపించింది. భారత్‌కు చెందిన కంపెనీల్లో జెన్ షిప్పింగ్, పోర్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సీ ఆర్ట్ షిప్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఉన్నాయి. కాగా ఇరాన్‌కు చెందిన సహారా థండర్ విభాగం తన దేశానికి చెందిన రక్షణమంత్రిత్వశాఖ, సాయుధ దళాలకు చెందిన ఆయుధాలను చైనా, రష్యా, వెనిజులా సహా పలు ఇతర దేశాలకు విక్రయించేందుకు భారీ షిప్పింగ్ నెట్‌వర్క్‌పై ఆధారపడుతుంది. ఈ విషయాన్ని యూఎస్ ట్రెజరీ తెలిపింది.

అవసరానికి భార్య స్త్రీధనం తీసుకుంటే భర్త దాన్ని తిరిగిచ్చేయాలి



పుట్టింటివారు ఇచ్చిన బంగారు నాణేలు భర్త తనకు చెప్పకుండా వాడేశాడన్న మహిళతన స్త్రీధనం తనకు తిరిగిప్పించాలంటూ సుప్రీం కోర్టును ఆశ్రయించిన వైనంకేసులో తాజాగా తీర్పు వెలువరించిన సర్వోన్నత న్యాయస్థానంఅవసరానికి తీసుకున్న భార్య డబ్బును తిరిగివ్వాల్సిన నైతిక బాధ్యత భర్తదని వ్యాఖ్య భార్య సొమ్ము వాడుకున్నందుకు పరిహారం కలుపుకుని రూ.25 లక్షలు చెల్లించాలని భర్తకు ఆదేశంపూర్తి హక్కు మహిళలదేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. దానిపై భర్తకు నియంత్రణ ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంది. “స్త్రీధనం అనేది సంబంధిత మహిళలకు చెందిన పూర్తి ఆస్తి, దాన్ని ఆమె ఇష్టానుసారం ఖర్చు చేసుకోవచ్చు” అని పేర్కొంది. కష్టకాలంలో భర్త తన భార్య స్త్రీధనాన్ని తీసుకున్నా దాన్ని తిరిగి ఆమెకు ఇవ్వాల్సిన నైతిక బాధ్యత భర్తపై ఉంటుందని స్పష్టం చేసింది.కేసు పూర్వాపరాల్లోకి వెళితే, కేరళకు చెందిన ఓ మహిళకు 2009లో వివాహమైంది. పెళ్లి సమయంలో మహిళ కుటుంబం ఆమెకు 89 బంగారు నాణేలను ఇచ్చింది. భర్తకు రూ.2 లక్షల చెక్కును అందజేసింది. పెళ్లయిన మరుసటి రోజు ఆ బంగారు నాణేలను భద్రంగా ఉంచుతానని నమ్మబలికిన భర్త.. వాటిని తీసుకెళ్లి తన తల్లికి అప్పగించాడు. అనంతరం, తన అప్పులు కట్టుకోవడానికి వాటిని అమ్మేశాడు. కొన్ని రోజుల తరువాత ఈ విషయం తెలియడంతో భార్యాభర్తల మధ్య గొడవలు జరిగాయి. భర్త నుంచి తన బంగారాన్ని తిరిగి ఇప్పించాలంటూ సదరు మహిళ కేరళ హైకోర్టులో పిటిషన్ వేయగా చుక్కెదురైంది. తన బంగారాన్ని భర్త, అత్త దుర్వినియోగం చేశారనేందుకు తగిన ఆధారాలు చూపించలేకపోవడంతో ఆమెకు నిరాశ తప్పలేదు. తన స్త్రీధనం పొందేందుకు చివరి ప్రయత్నంగా ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో తాజాగా కోర్టు తీర్పు వెలువరించింది. “2009లో 89 బంగారు నాణేల రేటు రూ.8.90 లక్షలు ఉండేది. ఆనాడు వాటిని తీసుకుని వాడుకున్నందుకు పరిహారంతో కలుపుకుని రూ.25 లక్షలను భార్యకు భర్త చెల్లించాలి. ఈ పేమెంట్ ఆరు నెలల్లోగా జరగాలి” అని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

లేటుగా వచ్చారని నామినేషన్ దాఖలుకు అనుమతి నిరాకరణ

- **నామినేషన్ చివరి రోజున పెద్దపల్లిలో ఇద్దరు అభ్యర్థులకు చుక్కెదురు**
- **లేటుగా వచ్చారని దళిత బహుజన పార్టీ నేత మాతంగి హన్మయ్యకు అనుమతి నిరాకరణ**
- **మరో స్వతంత్ర అభ్యర్థి దాసరి శ్రీకాంత్‌కు తప్పని నిరాశ**
- **మధ్యాహ్నం 3 లోపు వచ్చిన వారినే కలెక్టరేట్‌లోకి అనుమతిస్తామని అధికారుల స్పష్టీకరణ**



ఎన్నికల్లో నామినేషన్ దాఖలుకు గురువారం చివరి రోజు కావడంతో పలువురు అభ్యర్థులకు చుక్కెదురైంది. కార్యాలయానికి లేటుగా వచ్చినందుకు ఇద్దరు నేతలను నామినేషన్ దాఖలుకు అధికారులు అనుమతించలేదు. దళిత బహుజన పార్టీ అభ్యర్థి మాతంగి హన్మయ్య నామినేషన్ వేయడానికి పెద్దపల్లి కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్దకు రాగా అప్పటికి మధ్యాహ్నం 3 గంటలు దాటిందని అధికారులు ఆయనను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో, హన్మయ్య అక్కడ ఉన్న పెద్దపల్లి తహసీల్దార్ రాజ్‌కుమార్ కాళ్ల మీద పడటానికి యత్నించగా ఆయన వారించారు. స్వతంత్ర అభ్యర్థి దాసరి శ్రీకాంత్ కూడా ఆలస్యంగా రావడంతో అధికారులు అనుమతించలేదు. అనంతరం, హన్మయ్య మాట్లాడుతూ తాను 3 గంటలలోపే వచ్చానని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం, జాతీయ మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తానని చెప్పారు. అయితే, అభ్యర్థులు వచ్చిన సమయం సీసీకెమెరాల్లో రికార్డు అవుతుందని అధికారులు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం మధ్యాహ్నం 3 గంటలు కాగానే మైక్‌లో ప్రకటించి తలుపులూ మూసివేశామని చెప్పారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com